పెన్ పవర్
తెలంగాణ రౌండప్
శుక్రవారం | 27 జూన్ 2025 | పేజీలు 8

- స్పెషల్ ఆఫీసర్ ఉన్నా లేనట్టేనని తేటతెల్లం..
- తనకి పరిమితమైన విధులు ఉన్నాయని చెప్పడం విడ్డూరం..
- అవినీతి మయంగా దుండిగల్ మున్సిపల్ టౌన్‌ప్లానింగ్..?
- రాంబాబు అక్రమ షెడ్డుపై చర్యలు లేవంటే అర్థం..! ముడుపులు ముట్టాయా..?
- వార్తా కథనాలతో లోకల్‌బాడీ అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళినా చర్యలు నిల్..

# ప్రారంభోత్సవానికి సిద్ధంగా... "రాంబాబు" అక్రమ షెడ్డు...

- దుండిగల్ మున్సిపల్ గండిమైసమ్మ చౌరస్తా సమీపంలో నిరాటంకంగా అక్రమ షెడ్డుపూర్తి..
- ప్రారంభంలోనే బేస్మెంట్ కూల్చేసిన మున్సిపల్ అధికారులు..
- షెడ్డు పూర్తి చేసుకోవడానికి అధికారుల సహకారం వెనుక ఆంతర్యం..
- మున్సిపల్ కమిషనర్, టౌన్‌ప్లానింగ్ అధికారికి సమాచారం చేరవేసినా సైలెంట్..
- అక్రమ షెడ్ల "రాంబాబు"కు..! "అనుమతులు లేకపోయినా..! అధికారుల సహకారం..
- ధనార్జనే ధ్యేయంగా దుండిగల్ మున్సిపల్ అధికారుల విధులు..
- పైనుండి ప్రెజర్ ఉందంటూ అక్రమ నిర్మాణ దారులకు సహకరిస్తున్న కమిషనర్..

## కమిషనర్ అండ..? టిపిఎస్ సౌజన్యం..?


దుండిగల్ మున్సిపల్ గండిమైసమ్మలో రాంబాబు అక్రమ షెడ్డు నిర్మాణం..

-2లో

స్పెషల్ క్యాటగిరిగా అక్రమ షెడ్ల "రాంబాబు" కు అధికారుల అండా దండలు.. భారీగానే లభిస్తున్నాయి..టౌన్‌ప్లానింగ్ అధికారి సంజునా సౌజన్యం..! మున్సిపల్ కమిషనర్ వెంకటేష్ నాయక్ అండతో..! కూల్చేసిన రాంబాబు అక్రమ షెడ్డు నిర్మాణం పూర్తయిన విధానంతో, సర్వత్రా ఆరోపణలు వస్తున్నాయి.. మరో వైపు మున్సిపల్ కమిషనర్ అధికార పార్టీకి చెందిన నాయకుల అక్రమ కట్టడాల సిఫార్సులకే ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.. ఇప్పుడు అక్రమ కట్టడాల వెనుక సైతం, ఏ పదవుల్లేని నేతలే ఉన్నట్టు సమాచారం.. రాంబాబు అక్రమ షెడ్డుకు, కాంగ్రెస్ నాయకుల సిఫార్సులు ఉన్నట్టు వినికిడి..
మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జూన్ 26:

# బైకు దొంగల ముఠా.. అరెస్ట్ రిమాండ్..

## దుండిగల్ పోలీస్ స్టేషన్‌లో మేడ్చల్ ఏసిపి శంకర్‌రెడ్డి ప్రెస్‌మీట్..

- ద్విచక్ర వాహనాల వరుస దొంగతనాలకు పాల్పడిన ముగ్గురు దొంగల కథ..
- జల్సాలకు అలవాటు పడి దొంగతనాలు.. నలుగురిలో ఒకరు మైనర్ దొంగ..
- నిందితులు జగద్గిరిగుట్ట పియస్ పరిధి దేవేందర్ నగర్‌కి చెందిన ముఠా..
- ఆవారాగా తిరుగుతూ దొంగిలించిన సొమ్ముని పంచుకుని జల్సాలు..



దుండిగల్ పియస్ పత్రికా సమావేశంలో ఏసిపి శంకర్‌రెడ్డి..



గొంతనానికి గురైన ద్విచక్ర వాహనాలు..

దుండిగల్, పెన్ పవర్, జూన్ 26: ద్విచక్ర వాహనాల వరుస దొంగతనాలకు పాల్పడుతున్న, ముఠాను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించిన సంఘటన దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.. దుండిగల్ పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన, పత్రికా సమావేశంలో మేడ్చల్ ఏసీపీ శంకర్‌రెడ్డి వివరాలు వెల్లడించారు..పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దేవేందర్ నగర్, జగద్గిరిగుట్ట ప్రాంతానికి చెందిన ఎస్.కె ఫైజల్(సోను), అబ్దుల్లాహ్(అబ్బు), సతీష్ ముగ్గురు స్నేహితులు, జల్సాలకు అలవాటు పడ్డ వీరు షాపింగ్ కాంప్లెక్స్, హెూటల్స్, బస్టాప్‌ల వద్ద పార్కింగ్ చేసిన ద్విచక్రవాహనాలను టార్గెట్ చేసి దొంతనాలకు పాల్పడే వారుగా పోలీసులు గుర్తించారు.. అవారాగా తిరిగుతూ, దొంగతనాలకు వచ్చిన సొమ్మును సమానంగా పంచుకొని జల్సాలు చేసే వారని ఏసిపి శంకర్‌రెడ్డి తెలిపారు.. గురువారం మధ్యాన్నం ఒంటి గంట ప్రాంతంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న ముగ్గురిని, గమనించిన దుండిగల్ క్రైమ్ సిబ్బంది వారిని అదుపులోకి తీసుకొని విచారంచగా చేసిన నేరాలను ఒప్పుకున్నట్లు తెలిపాడు.. గాగిల్లపూర్ దగ్గర ఓపెన్ ప్లేస్‌లో పార్క్ చేసిన మూడు ద్విచక్రవాహనాలు, బాలానగర్ లోని డిమార్ట్ దగ్గర పార్క్ చేసిన రెండు ద్విచక్ర వాహనాలు, సూరారంలోని అరోరా ఫార్మా దగ్గర పార్క్ చేసిన రెండు ద్విచక్ర వాహనాలు, మరో రెండు ద్విచక్రవాహనాలను దొంగిలించినట్లు, పోలీసుల విచారణలో తేల్చారు.. ఏక కాలంలో తొమ్మిది ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు ఏసిపి విలేఖరులకు తెలిపారు.. నలుగురు దొంగల్లో ఒక మైనర్ ఉన్నట్లు తెలిపారు.. ముగ్గురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కి తరలించామని, మైనర్‌ను జువైనల్ హెూంకి తరలించినట్లు పేర్కొన్నారు.. వాహనదారులు పార్కు చేసిన అనంతరం తాళం వేసి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. దుండిగల్ సిఐ పి.సతీష్, సూరారం సిఐ భరత్ కుమార్‌ని క్రైమ్ ఇన్స్‌పెకర్ బి.సతీష్‌ను సిబ్బందిని ఏసిపి శంకర్‌రెడ్డి అభినందించారు..

# ఆ తర్వాత ముఖ్యమంత్రి అయ్యేందుకు ప్రయత్నిస్తా

- ఈ మూడేళ్లు రేవంత్ రెడ్డే ముఖ్యమంత్రిగా కొనసాగుతారన్న జగ్గారెడ్డి
- మరో ఐదేళ్లు కూడా సీఎం అయ్యేందుకు రేవంత్ ప్రయత్నిస్తున్నారని వెల్లడి
- తొమ్మిదేళ్ల తర్వాత తాను సీఎం అయ్యేందుకు కృషి చేస్తానన్న జగ్గారెడ్డి
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలపై తీవ్రస్థాయిలో మండిపాటు
- లిక్కర్ స్కాంలో వందల కోట్లు కవితకు ఎక్కడివి అని ప్రశ్న

-3 లో



# ప్రారంభోత్సవానికి సిద్ధంగా...

# "రాంబాబు" అక్రమ షెడ్డు...

## కమిషనర్ అండ..? టిపిఎస్ సౌజన్యం..?

- స్పెషల్ ఆఫీసర్ ఉన్నా లేనట్టేనని తేటతెల్లం..
- తనకి పరిమితమైన విధులు ఉన్నాయని చెప్పడం విడ్డూరం..
- అవినీతి మయంగా దుండిగల్ మున్సిపల్ టౌన్‌ప్లానింగ్..?
- రాంబాబు అక్రమ షెడ్డుపై చర్యలు లేవంటే అర్థం..! ముడుపులు ముట్టాయా..?
- వార్తా కథనాలతో లోకల్‌బాడీ అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళినా చర్యలు నిల్..

- దుండిగల్ మున్సిపల్ గండిమైసమ్మ చౌరస్తా సమీపంలో నిరాటంకంగా అక్రమ షెడ్డుపూర్తి..
- ప్రారంభంలోనే బేస్మంట్ కూల్చేసిన మున్సిపల్ అధికారులు..
- షెడ్డు పూర్తి చేసుకోవడానికి అధికారుల సహకారం వెనుక ఆంతర్యం..
- మున్సిపల్ కమిషనర్, టౌన్‌ప్లానింగ్ అధికారికి సమాచారం చేరవేసినా సైలెంట్..
- అక్రమ షెడ్ల "రాంబాబు"కు..! "అనుమతులు లేకపోయినా..! అధికారుల సహకారం..
- ధనార్జనే ధ్యేయంగా దుండిగల్ మున్సిపల్ అధికారుల విధులు..
- పైనుండి ప్రెజర్ ఉందంటూ అక్రమ నిర్మాణ దారులకు సహకరిస్తున్న కమిషనర్..

స్పెషల్ క్యాటగిరిగా అక్రమ షెడ్ల "రాంబాబు" కు అధికారుల అండా దండలు.. భారీగానే లభిస్తున్నాయి..టౌన్‌ప్లానింగ్ అధికారి సంజునా సౌజన్యం..! మున్సిపల్ కమిషనర్ వెంకటేష్ నాయక్ అండతో..! కూల్చేసిన రాంబాబు అక్రమ షెడ్డు నిర్మాణం పూర్తయిన విధానంతో, సర్వత్రా ఆరోపణలు వస్తున్నాయి.. మరో వైపు మున్సిపల్ కమిషనర్ అధికార పార్టీకి చెందిన నాయకుల అక్రమ కట్టడాల సిఫార్సులకే ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.. ఇప్పుడు అక్రమ కట్టడాల వెనుక సైతం, ఏ పదవుల్లేని నేతలే ఉన్నట్టు సమాచారం.. రాంబాబు అక్రమ షెడ్డుకు, కాంగ్రెస్ నాయకుల సిఫార్సులు ఉన్నట్టు వినికిడి..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జూన్ 26:



దుండిగల్ మున్సిపల్ గండిమైసమ్మలో రాంబాబు అక్రమ షెడ్డు నిర్మాణం..



రాంబాబు షెడ్డు పనులు ప్రారంభించిన వెంటనే, మున్సిపల్ అధికారులు కూల్చివేత..

దుండిగల్ మున్సిపాలిటీ ప్రభుత్వ కార్యాలయమా..? లేక అక్రమ నిర్మాణ దారుల రక్షణ నిలయమా..? పరిపాలనా సౌలభ్యం దేవుడెరుగు, అధికారుల సౌలభ్యం కోసం భాగానే వృద్ధి చెందినదని ఎద్దేవా చేసేవారు లేకపోలేదు.. స్పెషల్ ఆఫీసర్ సాయినాథ్ విధులు "స్పెషల్ అప్పీరియన్స్" కోసం మాత్రమేనని స్పష్టతను ఇచ్చారు.. అక్రమ కట్టడాలపై పెన్ పవర్ ప్రతినిధి వార్తా కథనాలతో, ప్రత్యేక అధికారి సాయినాథ్ దృష్టికి తీసుకెళ్ళగా..! అక్రమ నిర్మాణాల వ్యవహా తన పరిధిలోకి రాదని, వాట్సప్ మెస్సేజ్‌తో హాస్యాస్పద సమాధానం..! మున్సిపల్ వ్యవహారాలపై, ప్రత్యేక అధికారిగా ప్రభుత్వం నియమించింది, స్థానిక అధికారులకు సహకరించడానికా..? ఎక్స్‌లో మేడ్చల్ జిల్లా లోకల్‌బాడీ అదనపు కలెక్టర్‌కి ట్వీట్ చేసినా చర్యలు శూన్యం.. మరోవైపు ప్రమాదాలు సంభవిస్తే తప్పించుకోలేని విధంగా..! ప్రజలకు హానీ తలపెట్టే అక్రమ ప్రమాదకర నిర్మాణాలకే అధికారులు అధిక ప్రాధాన్యత ఇవ్వడం పలు అనుమానాలకు తావిస్తోంది..






**"రాంబాబు" అక్రమ షెడ్లంటే.. అధికారులకు స్పెషల్..**

గండిమైసమ్మ చౌరస్తా నుండి నర్సాపూర్ వెళ్ళే హైవే పక్కన నిర్మించే..! రాంబాబు అక్రమ షెడ్డును ఎట్టకేలకు పూర్తి చేశాడు.. ఎలాంటి అనుమతులు తీసుకోకుండా నిర్మిస్తున్న అక్రమ షెడ్లకు కమిషనర్ అండ్ టిపిఎస్ అండా దండా ఉన్నట్లు తెలుస్తుంది..

పుట్టింగ్‌లు, బేస్మంట్, ప్రహరీగోడలు నిర్మిస్తుండగానే..! కూల్చివేసిన దుండిగల్ మున్సిపల్ అధికారులు..ఆతర్వాత యధావిధిగా షెడ్డు పనులు కొనసాగించినా చర్యలు లేకపోవడంపై సర్వత్రా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.. గతంలో 2021లో రింగ్‌రోడ్డు వద్ద అక్రమ షెడ్లను,బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులతో, ప్రారంభోత్సవం చేసిన రాంబాబు.. ఈసారి కూడా అదే తరహాలో నేతలతో ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నట్టు సమాచారం.. దుండిగల్ మున్సిపల్ అధికారుల చేతివాటానికి, రాంబాబు అక్రమ షెడ్డు ఒక నిదర్శనం.. లోకల్‌బాడీ అదనపు కలెక్టర్ నిర్లక్ష్యంతో.. ప్రభుత్వ ఖజానాకు గండి పడుతుంది.. హెచ్‌ఎండిఏ అధికారులకి సమాచారం అందజేసినా.! ప్రయోజనం శూన్యం.. టిజి-బిపాస్ చట్టాలాను సైతం అక్రమార్కులకు అనుకూలంగా మారుస్తున్న తప్పుడు అధికారులపై ఉన్నతాధికారులు దృష్టి సారించాలని కోరుతున్నారు..



అధికారులతో ఒప్పందం కుదుర్చుకుని ఇలా యధేచ్ఛగా పనులు..

# ఆ తర్వాత ముఖ్యమంత్రి అయ్యేందుకు ప్రయత్నిస్తా

హైదరాబాద్ పెన్ పవర్:తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి రాష్ట్ర రాజకీయాల్లో ఒక ఆసక్తికరమైన చర్చకు తెరలేపారు. ముఖ్యమంత్రి పదవిపై తన ఆకాంక్షను పరోక్షంగా వెల్లడిస్తూనే, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. గురువారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

**సీఎం పదవిపై జగ్గారెడ్డి మనోగతం**

ముఖ్యమంత్రి పదవి గురించి జగ్గారెడ్డి మాట్లాడుతూ, వచ్చే మూడేళ్లు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉంటారని, ఆ తర్వాత ఐదేళ్ల కాలానికి కూడా ముఖ్యమంత్రి కావడానికి ఆయన ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. అయితే, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవి నుంచి దిగిపోయిన తర్వాత తానూ ముఖ్యమంత్రి అయ్యేందుకు ప్రయత్నిస్తానని జగ్గారెడ్డి పేర్కొన్నారు. ఆ సమయంలో తన అభ్యర్థిత్వాన్ని ప్రజల ముందు ఉంచుతానని ఆయన వ్యాఖ్యానించారు.

**కవిత వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహం**

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేస్తున్న వ్యాఖ్యలపై జగ్గారెడ్డి తీవ్రంగా స్పందించారు. కవిత ప్రతి విషయాన్ని అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఆమె బీఆర్ఎస్‌లో ఉన్నా బయటకు వచ్చినా పెద్ద తేడా ఏమీ ఉండదని అన్నారు. కవిత మాట్లాడే మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉన్నాయని విమర్శించారు. సాధారణంగా తండ్రి రాజకీయ వారసత్వం కుమారుడికి వస్తుందని, ఒకవేళ కుమారుడు లేకపోతే కుమార్తెకు అవకాశం దక్కవచ్చని వ్యాఖ్యానించారు.తాము స్పందించే స్థాయి నాయకురాలు కవిత కాదన్నది తమ అభిప్రాయమని జగ్గారెడ్డి అన్నారు. కవిత ఎందుకు ఇంత పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సమాన ప్రాధాన్యత కలిగిన నేతలని, వారు రాజకీయంగా ఒకరినొకరు విమర్శిం చుకుంటే అర్థం ఉంటుం దని తెలిపారు. తమ గురించి కవిత అనవసరంగా ఎందుకు మాట్లాడుతు న్నారని ప్రశ్నించారు. "హాయిగా బతుకమ్మ ఆడుకోకుండా కవితకు ఈ పంచాయితీ ఎందుకు?" అని నిలదీశారు. ఢిల్లీ మద్యం కుంభకోణం వ్యవహారంలో కవిత ప్రమేయంపై జగ్గారెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ స్కాంలో పెట్టుబడులు పెట్టడానికి కవితకు ఇన్ని వందల కోట్ల రూపాయలు ఎక్కడి నుంచి వచ్చాయని ఆయన ప్రశ్నల వర్షం కురిపించారు.

## రోడ్డు ప్రమాదంలో ఏపీ పోలీసుల మృతి... సీఎం చంద్రబాబు తీవ్ర విచారం







హైదరాబాద్ పెన్ పవర్:కేసు విచారణ నిమిత్తం కారులో హైదరాబాద్ వెళుతున్న ఏపీ పోలీసుల బృందం కోదాడ సమీపంలో రోడ్డు ప్రమాదానికి గురికావడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో ఇద్దరు పోలీసులు మరణించగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ దురదృష్టకర సంఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు పోలీస్ స్టేషన్‌కు చెందిన ఎస్ఐ ఎం. అశోక్, కానిస్టేబుల్ బ్లెస్సన్ జీవన్ ఈ ప్రమాదంలో మరణించడం అత్యంత బాధాకరమని ఆయన పేర్కొన్నారు. మృతుల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు తెలిపారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన కానిస్టేబుల్ స్వామి, డ్రైవర్ రమేష్‌లకు అందుతున్న వైద్య సహాయం గురించి అధికారులతో మాట్లాడినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని సూచించినట్లు చెప్పారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసుల కుటుంబాలకు, అలాగే ఈ ప్రమాదంలో గాయపడిన వారికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు చంద్రబాబు వివరించారు. బాధితుల కుటుంబాలను ఆదుకునేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు.

## తేజేశ్వర్ హత్యలో సంచలనం.. ఐశ్వర్య తల్లితోనూ ప్రియుడి అక్రమ సంబంధం!

- గద్వాలలో ప్రైవేటు సర్వేయర్ తేజేశ్వర్ దారుణ హత్య
- భార్య ఐశ్వర్య, ఆమె ప్రియుడు తిరుమల్‌రావుల ఘాతుకం
- సుపారీ గ్యాంగ్ సాయంతో భర్తను చంపించినట్లు పోలీసుల వెల్లడి
- తేజేశ్వర్ కదలికల కోసం జీపీఎస్ ట్రాకర్ వాడిన నిందితులు
- ఐశ్వర్య తల్లితోనూ నిందితుడు తిరుమల్‌రావుకు వివాహేతర సంబంధం

హైదరాబాద్ పెన్ పవర్:తెలంగాణలోని గద్వాల జిల్లాలో తీవ్ర కలకలం రేపిన ప్రైవేటు సర్వేయర్ తేజేశ్వర్ హత్య కేసులో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేసి కీలక వివరాలు వెల్లడించారు. వివాహమైన నెల రోజులు కూడా గడవకముందే భార్య ఐశ్వర్య తన ప్రియుడు తిరుమల్‌రావుతో కలిసి కిరాయి హంతకుల (సుపారీ గ్యాంగ్) సాయంతో భర్త తేజేశ్వర్‌ను హత్య చేయించినట్లు గద్వాల ఎస్పీ గురువారం మీడియాకు తెలిపారు. ఈ దారుణ ఘటన వెనుక ఉన్న కుట్ర కోణాలను ఆయన వివరించారు.



**అదృశ్యం నుంచి హత్య వరకు..**

ఈ నెల 17న తేజేశ్వర్ అదృశ్యమైనట్లు కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అనంతరం ఈ నెల 21న గాలేరు-నగరి కాల్వలో తేజేశ్వర్ మృతదేహం లభ్యమైందని ఎస్పీ తెలిపారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు, పోస్టుమార్టం అనంతరం హత్యగా నిర్ధారించి దర్యాప్తును వేగవంతం చేశారు.

**ప్రియుడితో కలిసి పక్కా ప్లాన్**

ఎస్పీ వెల్లడించిన వివరాల ప్రకారం ఐశ్వర్య తన ప్రియుడు తిరుమల్‌రావుతో కలిసి తేజేశ్వర్‌ను అంతమొందించాలని పక్కా ప్లాన్ వేసింది. ఇందుకోసం వారు సుపారీ గ్యాంగ్‌ను ఆశ్రయించారు. తేజేశ్వర్ కదలికలను ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు నిందితులు జీపీఎస్ ట్రాకర్‌ను ఉపయోగించారని ఎస్పీ వివరించారు. పథకం ప్రకారం ముగ్గురు వ్యక్తులు కలిసి తేజేశ్వర్‌ను కారులో బలవంతంగా తీసుకెళ్లి హత్య చేశారని ఆయన తెలిపారు.

**వివాహేతర సంబంధం.. రెండో పెళ్లికి కుట్ర**

ఈ హత్య కేసు దర్యాప్తులో మరిన్ని విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చినట్లు ఎస్పీ తెలిపారు. నిందితుడు తిరుమల్‌రావుకు హత్యకు గురైన తేజేశ్వర్ భార్య ఐశ్వర్య తల్లితో కూడా వివాహేతర సంబంధం ఉందని ఆయన వెల్లడించారు. ఐశ్వర్యను రెండో పెళ్లి చేసుకోవాలనే దురుద్దేశంతోనే తిరుమల్‌రావు ఈ హత్యకు ప్రణాళిక రచించినట్లు ఎస్పీ వివరించారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర సంచలనం సృష్టించింది. పోలీసులు నిందితులపై కేసు నమోదు చేసి తదుపరి చర్యలు తీసుకుంటున్నారు.

# ఆదర్శ మండలంగా రఘునాథ పాలెం ను తీర్చిదిద్దుతాం....

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు
- రైతులు లాభసాటి ఆయిల్ పామ్ పంట సాగు చేయాలి
- విద్య ద్వారానే మన పేదరికం దూరం అవుతుంది
- రఘునాథపాలెం మండలం పుతాని తండా, సూర్య తండాలలో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాలను ప్రారంభించిన మంత్రి తుమ్మల



**హైదరాబాద్ పెన్ పవర్:**ఆదర్శంగా రఘునాథపాలెం మండలాన్ని తీర్చిదిద్దుతామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంత్రివర్యులు గురువారం నాడు రఘునాథపాలెం మండలం పుతాని తండాలో ఎస్టీ.ఎస్.డి.ఎఫ్. నిధులు 20 లక్షలతో, సూర్య తండాలో 20 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ భవనం వరకు విద్యుత్ సరఫరా చేసేందుకు అవసరమైన విద్యుత్ పోల్స్ వేయాలని అన్నారు. జీపీ భవనానికి కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేయాలని, స్టోర్ రూమ్ తొలగించి సమావేశ మందిరం గది విస్తీర్ణం పెంచాలని మంత్రి సూచించారు.

జీపీ భవనంలో ఒక రూం ప్రత్యేకంగా రీడింగ్ రూం క్రింద కేటాయించాలని అన్నారు. రఘునాథపాలెం మండలం ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతామని, తండాలలో పూర్తి స్థాయిలో సిసి రోడ్లు నిర్మిస్తున్నామని, పొలాలకు వెళ్లేందుకు కనీసం మట్టి రోడ్లు అందుబాటులో ఉండేలా చూస్తామని అన్నారు.

రైతులు లాభసాటి ఆయిల్ పామ్ పంట సాగు విస్తరించాలని, అంతర్ పంటల క్రింద కూరగాయలను సాగు చేయవచ్చని అన్నారు. రఘునాథపాలెం మండలంలో స్వామి నారాయణ విద్యా సంస్థ, సమీకృత గురుకులాల నిర్మాణం జరుగుతున్నాయని, అవసరమైతే గిరిజనులకు మరో పాఠశాల తీసుకొని వచ్చి పిల్లలందరు చదువుకునేలా చూస్తామని అన్నారు.

మన కుటుంబంలో ఒక వ్యక్తి బాగా చదువుకొని బాగుపడితే మనం పేదరికం నుంచి బయటకు వస్తామని మంత్రి తెలిపారు. పిల్లలకు అవసరమైన విద్యా అవకాశాలను స్థానికంగా అందుబాటులో తీసుకుని వస్తున్నామని అన్నారు. మంచుకొండలో రైతు బజార్ ఏర్పాటు చేశామని, కూరగాయలు చెడిపోకుండా ఉండేందుకు అవసరమైతే ఏసి వాహనాలు సబ్సిడీపై అందించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని అన్నారు.

పెండింగ్ పనులను ఒక్కోక్కటిగా చేస్తున్నామని అన్నారు. 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయలను రైతు భరోసా క్రింద రైతుల ఖాతాలో జమ చేశామని అన్నారు.

కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ మన గ్రామానికి రూపం గ్రామ పంచాయతీ భవనం అని, దీనిని పూర్తి చేసుకున్న గ్రామస్థులకు అభినందనలు తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో గ్రామ పంచాయతీ భవనం పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని, ఇక్కడ ఒక గదిని గ్రంథాలయం లాగా ఏర్పాటు చేసుకోవాలని, అవసరమైన పుస్తకాలను అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. వానాకాలం వచ్చిన నేపథ్యంలో విష జ్వరాలు, సీజనల్ వ్యాధులు వ్యాప్తి జరగకుండా మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు పుతానితండా గ్రామంలో 9 మంది, సూర్య తండా గ్రామంలో 10 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇండ్ల మంజూరు పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, డిపిఓ ఆశాలత, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, రఘునాథపాలెం మండల తహసీల్దార్ శ్వేత, ఎంపిడివో అశోక్ కుమార్, ప్రజా ప్రతినిధులు, వివిధ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నాటి ఎమర్జెన్సీని తలపిస్తున్న మోడీ పరిపాలన....

- నాడు,నేడు పాలకులకు కమ్యూనిస్టులే లక్ష్యం....
- మతతత్వ నయా ఫ్యాసిస్ట్ శక్తుల నుండి ఈ దేశాన్ని కాపాడుకోవాలి. సిపిఎం..

**హైదరాబాద్ పెన్ పవర్:**1975 సంవత్సరంలో దేశాన్ని పరిపాలిస్తున్న ఇందిరా గాంధీ నిరంకుషత్వంగా ఎమర్జెన్సీ రూపంలో ప్రజాస్వామ్యాన్ని హరించి 50 ఏళ్లు అవుతోందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి లు అన్నారు. సిపిఎం 20వ వార్డు కమిటీ ఆధ్వర్యంలో డి సీతాలక్ష్మి అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ సమావేశంలో వారు ప్రసంగించారు. నాడు నిర్బంధాలతో, నిరంకుశత్వంతో అధికారాన్ని కాపాడుకోగలమని ఇందిరా గాంధీ భావించిందని, కమ్యూనిస్టు నాయకులను ప్రధానంగా సిపిఎం నేతలపై నిర్బంధాన్ని ప్రయోగించి జైల్లో పెట్టి చిత్రహింసలకు గురిచేసిందని అన్నారు. నాడు ప్రజలు ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి పెద్ద ఎత్తున ఉద్యమించిన ఫలితంగా 77 లో జరిగిన



సాధారణ ఎన్నికల్లో ఇందిరా గాంధీ ఘోరమైన ఓటమి చవిచూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఆనాడు ఎమర్జెన్సీకి మద్దతు పలికిన ఆర్ఎస్ఎస్, బిజెపి నాయకులు నేడు సంవిధాన్ హత్య దివస్ (రాజ్యాంగ హత్యా దినం) గా జూన్ 25న కార్యక్రమాలు చేపట్టడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. వాస్తవానికి మోడీ పాలనలో నేడు మనం చూస్తున్నది ఎమర్జెన్సీ నాటి నిరంకుశత్వపు పోకడలే అని అన్నారు. మోడీ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన రచయితలు, జర్నలిస్టులు,విద్యార్థులు, రాజకీయ ప్రత్యర్థులపై 'ఉపా చట్టం- పేరుతో గొంతు నొక్కుతున్నారని విమర్శించారు. ప్రతిపక్ష నాయకులను భయపెట్టడానికి,ఒత్తిడికి గురి చేయడానికి రాజ్యం చేతిలో ఉన్న సిఐడి,ఈడి తదితర ప్రభుత్వ సంస్థలను ఉపయోగిస్తుందని అన్నారు. ఫెడరలిజాన్ని దెబ్బతీస్తూ రాష్ట్రాల హక్కులను కాల రాస్తుందని, దేశంలో మత ఘర్షణలు సృష్టించి లౌకిక విలువలను దెబ్బతీస్తోందని అన్నారు. నాడు ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ ప్రకటించి నిరంకుశంగా పాలిస్తే నేడు నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం ఎమర్జెన్సీని తలపించేలా రాజ్యాంగాన్ని దెబ్బతీస్తూ నిరంకుశంగా పరిపాలన చేస్తుందని ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కి మతతత్వ నయా ఫాసిస్టు విధానాలను అమలు చేస్తోందని అన్నారు. నేడు బిజెపి అమలు చేస్తున్న నయా ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్యవాదులు, అభ్యుదయవాదులు ఐక్యంగా కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ శాఖ కార్యదర్శి డి రామకృష్ణ సభ్యు రాంబాబు, లక్ష్మీకాంత, రాధా చిట్టెమ్మ,తదితరులు పాల్గొన్నారు..

## ఈ నెల 28,29 న జరిగే సేవాలాల్ సేన రాష్ట్రస్థాయి సామాజిక, రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి.

సేవాలాల్ సేన జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, టి జి టి టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్.



**హైదరాబాద్ పెన్ పవర్:**సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ అధ్యక్షతనలి జిల్లా కేంద్రంలో పోస్ట్ ఆఫీస్ సెంటర్ యందు సేవాలాల్ సేన రాష్ట్రస్థాయి సామాజిక రాజకీయ శిక్షణ తరగతుల కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సేవాలాల్ సేన జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, టి జి టి టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు రవి రాథోడ్‌లి పాల్గొన్నారు వారు ఈ సమావేశానికి ఉద్దేశించి మాట్లాడుతూ గిరిజన జాతి కోల్పోతున్న సాంప్రదాయ సంస్కృతిని పరిరక్షిస్తూ రాజ్యాంగం లో గిరిజనులకు కల్పించిన హక్కులు మరియు బహుజన వర్గాల అభివృద్ధికై సమానత్వం సమన్యాయం అనే నినాదంతో రాజ్యాధికార సాధనే లక్ష్యంగా సేవాలాల్ సేన ఉద్యమాలు చేస్తున్నదని అన్నారు. గిరిజనులకు రాజ్యాంగం కల్పించిన చట్టాలను పోరాడి సాధించిన రిజర్వేషన్లు ప్రభుత్వ పాలకులు యుహాత్మకంగా రాజకీయ పలుకుబడిని ఉపయోగించుకొని ఒక్కొక్కటిగా తుంగలో తొక్కుతూ అన్ని రంగాలలో తూట్లు పొడిచే పనిలో నిమగ్నమయ్యారని స్పష్టమవుతున్నదని అన్నారు. ఇప్పటికైనా బంజారా సమాజం మేల్కొని జీవో నెం 3 విషయంలో ఐక్యంగా పోరాటాలు చేయాలని అన్నారు.జీవో నెం 3 కోల్పోవడం వల్ల ఎంతో మంది గిరిజన విద్యార్థులు చదువుకొని నిరుద్యోగులుగా ఉండిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇలా ఎన్నో సమస్యలు బంజారా జాతి ఎదుర్కొంటుంది కాబట్టి జూన్ 28 29 తేదీలలో డాన్ బాస్కో హాల్ ప్రగతి నగర్ రామంతపూర్ హైదరాబాద్ యందు జరుగు సేవాలాల్ సేన రాష్ట్రస్థాయి సామాజిక, రాజకీయ శిక్షణ తరగతులలో ఎంతోమంది నికార్సైన సేవాలాల్ సేన సైనికులను తయారు చేసి ఈ రాష్ట్రంలో బంజారాలకు జరుగుతున్న అన్యాయాలపై బలంగా ఉద్యమించడానికి సేవాలాల్ సేన సైనికులు శిక్షణ తీసుకుంటారని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్, జిల్లా అధికార ప్రతినిధి బానోతు నాగరాజు నాయక్, జిల్లా సహాయ కార్యదర్శి జరుపల లాలు నాయక్, జూలూరుపాడు మండల అధ్యక్షులు బానోతు లక్ష్మణ్ నాయక్, అనిల్ నాయక్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## జర్నలిస్ట్ యూనియన్ ముఖ్య సమావేశం నిర్వహించిన రాష్ట్ర అధ్యక్షులు కమ్మరి వెంకటేష్

**హైదరాబాద్ పెన్ పవర్:**చేగుంట మండల కేంద్రంలో వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ సమావేశం నిర్వహించిన ఉమ్మడి రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు కమ్మరి వెంకటేశం, ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న జర్నలిస్టు అందరికీ ప్రభుత్వం అక్రిడేషన్ కార్డు, హెల్త్ కార్డు డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలని, జర్నలిస్ట్ పిల్లలకు ప్రవేట్ కళాశాలలో 50% ఫీజు రాయితీ కల్పించాలని, జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని ప్రభుత్వాన్ని కోరారు, ఈ కార్యక్రమంలో మొజామిల్, అన్నం ఆంజనేయులు, కొండి శ్రీనివాస్, అన్నం మహేష్, ప్రకాష్, స్టాలిన్ నర్సింలు, సోమా ప్రవీణ్, మియాపూర్ రాజు,చౌదరి శ్రీనివాస్, సోమా వెంకటేష్,నాగార్జున, శ్రవణ్,శ్రీకాంత్,రవీందర్, రాజు,తదితరులు పాల్గొన్నారు.?

## శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న, శ్రీ దుర్గా మాత రియల్ ఎస్టేట్ సభ్యులు



**హైదరాబాద్ పెన్ పవర్:**తూప్రాన్ పట్టణ శ్రీ దుర్గా మాత రియల్ ఎస్టేట్ వ్యాపారులు గురువారం ఉదయం శ్రీశైలం లోని దివ్య భవ్య మహిమాన్విత పుణ్య క్షేత్రం అయిన శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లిఖార్జున ఆలయం లో స్పర్శ దర్శనం చేసుకున్న అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ కార్యనిర్వాహణాధికారి శ్రీనివాస్ రావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దగ్గర ఉండి ప్రత్యేక పూజలు చేయించి అత్యంత ప్రామాణికమైన శ్రీశైల మల్లన్న స్పర్శ దర్శనం చేయించి ఆలయ సంప్రదాయ పద్ధతిలో అభిషేకం హారతి అర్చన తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో తూప్రాన్ మున్సిపల్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ లయన్ కుమ్మరి రమేష్, లయన్ గరిగే నర్సింగ్ రావు,తాటి విశ్వం,వడియారం నరసింహులు.ఈఓ శ్రీనివాస్ రావు గారు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లయన్ బుడ్డ భాగ్యరాజ్ మాట్లాడుతూ శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయనం – గ్రీష్మ ఋతువు ఆషాఢ మాసం – శుక్ల పక్షం రోజు బృహస్పతివాసరే ఆర్ద్ర నక్షత్రం అమృతకాలం – రాహుకాలంలో స్పర్శ దర్శనం చేసుకోవడం వలన వ్యాపార వృద్ధి చెంది దినదిన అభివృద్ధి చెందుతామని తెలిపారు.

సూర్యోదయం కంటే ముందు మల్లన్న దర్శనం ఎంతో మేలు చేసే గొప్ప శుభ ఫలితాలను ఇస్తుంది అని అన్నారు. సర్వేజనా సుఖినో భవంతు శుభమస్తు...అని వేదపండితులు ఆశీర్వచన ఇచ్చారని తెలిపారు.గోమాతను పూజించండి గోమాతను సంరక్షించండి అదే మన కర్తవ్యం అని తెలిపారు.

## మంత్రి కి కృతజ్ఞతలు తెలిపిన రైతులు

- మంత్రి తుమ్మలను సన్మానించిన దమ్మపేట రైతు నాయకులు



**హైదరాబాద్ పెన్ పవర్:**రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న రైతు భరోసా పథకం ద్వారా నిధులు రైతుల ఖాతాల్లో జమ కావడంతో, దమ్మపేట మండలానికి చెందిన రైతు నాయకులు గురువారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా గండుగులపల్లి గ్రామంలోని మంత్రి నివాసానికి వచ్చిన రైతులు ఆయనకు శాలువా కప్పి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రైతు నాయకులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారితో మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయ శాఖకు తుమ్మల నాగేశ్వరరావు గారు మంత్రి కావడం ఎంతో ఆనందకరమని ఆయన అనుభవం, విజ్ఞానంతో వ్యవసాయ రంగం మరింత అభివృద్ధి చెందుతోందినీ ఆశాభావం వ్యక్తం చేశారు. రైతులను అర్థం చేసుకునే నేతగా ఆయన నిలుస్తున్నారు అని పేర్కొన్నారు.రైతులకు మద్దతుగా, వారి భవిష్యత్తు కోసం ఎల్లప్పుడూ అంకితభావంతో పనిచేస్తున్న మంత్రి తుమ్మలపై రైతులు ప్రశంసల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా మంత్రి గారు రైతులతో మాట్లాడుతూ రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమనీ,ప్రతీ రైతు ఇంటిలో ఆనందం నింపుతున్నామని, ప్రభుత్వం అందించే ప్రతి పథకం ఫలితంగా రైతులకు ఉపయోగం కలగాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు

# విద్యార్థులు యువత మాదక,ద్రవ్యాల మత్తులో పడవద్దు.




- ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్
- విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి.
- ఎస్సై స్వప్న.

**హైదరాబాద్ పెన్ పవర్:**ప్రపంచ మాదకదవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యం లో ఏ ఎస్ పి ఛాంబర్ లో అవగాహన వాల్ పోస్టర్ లను భద్రాచలం ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ విద్యార్థులు యువత మాదక ద్రవ్యాలకు , చెడు వ్యసనాల కు బానిసలై బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దని విజ్ఞప్తి చేశారు చేశారు. ప్రజలు కూడా మాదక ద్రవ్యాలు అక్రమ అమ్మకం కొనుగోలు చేస్తున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రతి ఒక్కరూ కూడా డ్రగ్స్ రహిత సమాజం కోసం కృషి చేయాలని కోరారు. అనంతరం భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని విద్యార్థులకు మాదక ద్రవ్యాల వలన కలిగే దుష్పరిమాణాలు పై అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమాని కి ముఖ్య అతిథిగా విచ్చేసిన పట్టణ ఎస్సై స్వప్న, శ్రీ సురక్ష హాస్పిటల్ డాక్టర్ అక్కినేని లోకేష్ లు మాట్లాడుతూ విద్యార్థులు మాదకద్రవ్యాల మత్తులో చిక్కుకొని జీవితాలను నాశనం చేసుకోవద్దని కోరారు.మాదకద్రవ్యాల డ్రగ్స్ నిర్మూలన పైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాదకద్రవ్యాలైన గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపైన లఘు చిత్రం ద్వారా విద్యార్థులకు అవగాహన కలిగించారు. ఇటీవల కాలంగా యువత దుర్ వ్యసనాలకు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చెడు స్నేహాలు చేయకూడదని డ్రగ్స్ గంజాయి వంటి మత్తు పదార్థాలు వాడిన, అమ్మిన వాడమని ప్రోత్సహించిన వారి వివరాలను తెలియజేయాలని ఆయన తెలిపారు. తెలియజేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. విద్యార్థి దశలో చక్కటి ప్రణాళిక బద్ధంగా చదువులను కొనసాగించాలని విద్యార్థులకు సూచించారు క్రమశిక్షణ విద్యార్థుల అవసరమని క్రమశిక్షణతోనే విద్యాభ్యాసం జరగాలన్నారు అప్పుడే అనుకున్న లక్ష్యాలను సాధించాలని విద్యార్థులకు వివరించారు.

ఈ కార్యక్రమంలో ఎస్సై శ్యామ్ ప్రసాద్ ,కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్ రెడ్డి, మదర్ తెరిసా ట్రస్ట్ చైర్మన్ కొప్పుల మురళి,ట్రస్ట్ సభ్యులు బూరం .నవీన్ షాజ్ బ్లడ్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు మహ్మద్ సింద, కళాశాల అధ్యాపకులు , విద్యార్థులు పాల్గొన్నారు

# పేరుకేమో ఆయుర్వేదిక వైద్యశాల డాక్టర్ , మరియు సిబ్బంది మాత్రం వేరే మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేయడం జరుగుతుంది.

**హైదరాబాద్ పెన్ పవర్:**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని వర్కట్పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఆయుర్వేదిక కేంద్రాన్ని కేటాయించడం జరిగింది. ఇక్కడ పనిచేస్తున్నటువంటి డాక్టర్ సబిత , ఫార్మసిస్ట్ రేణుక, అటెండర్ అబ్దుల్ అక్రమ్ లను బోనగిరి మండలంలోని బొల్లెపల్లి గ్రామానికి డిప్యూటేషన్ పైన పంపించడం జరిగింది. ముగ్గురికి ముగ్గురు వర్కట్పల్లి ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది గా నమోదవుతూ వేరే మండలంలోని ఆరోగ్య కేంద్రంలో పనిచేయడం చాలా దారుణం. వర్కట్పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఆయుర్వేదిక కేంద్రానికి విచ్చేసిన రోగులకు డాక్టర్లు, సిబ్బంది లేక తెరుచుకొని డోర్లు,ఖాళీ కుర్చీలు దర్శనమిస్తున్నాయి. ఇక్కడ పనిచేసే పైన తెలిపిన సిబ్బంది ఆర్ ఎం స్థాయిలో రికమండేషన్ చేయించుకొని వేరే మండలానికి డిప్టేషన్ పైన వెళ్లడం జరిగిందని సంబంధిత ఆరోగ్య కేంద్రంలో పనిచేసే వారి ద్వారా సమాచారం తెలుసుకొని ఇట్టి విషయాన్ని బిజెపి వలిగొండ మండల పార్టీ అధ్యక్షులు శ్రీ బోళ్ల సుదర్శన్ గారు మీడియాకు తెలియజేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ గారు పేద ప్రజలకు ఆయుర్వేదిక వైద్యం సులవతరం చేయడం కోసం ఎంపిక చేయబడిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ఆయుర్వేదిక కేంద్రాలు ఇవ్వడం జరిగింది. కానీ ఇక్కడ ఉద్యోగం పొంది, వేరే మండలంలో డీప్టేషన్ పైన పనిచేయడం సరికాదని వారు మీడియా ద్వారా డిఎంహెచ్ఓ గారికి తెలియజేయడం జరిగింది. తక్షణమే డీఎంహెచ్వో గారు స్పందించి డిప్టేషన్ పైన వెళ్లి నటువంటి ఉద్యోగులను తిరిగి పోస్టింగ్ ఉన్న చోటికి పంపించాలని లేనియెడల భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల శాఖ, మరియు గ్రామ శాఖల ఆధ్వర్యంలో డీఎంహెచ్వో కార్యాలయం ముట్టడి చేస్తామని, అక్కడ కూడా



న్యాయం జరగకుంటే కలెక్టర్ కార్యాలయం ముందట ధర్నా చేస్తామని వారు పత్రిక ముఖంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి కొప్పుల యాది రెడ్డి గారు, మాజీ మండలాధ్యక్షుడు నాగవెల్లి సుధాకర్ గౌడ్ ,మండల ప్రధాన కార్యదర్శి లోడే లింగస్వామి గౌడ్ గారు, బూత్ అధ్యక్షులు రాజేశ్వర చారి, శ్రీశైలం, కార్యకర్తలు స్వామి, కుమారస్వామి, సాగర్, శ్రీనివాస్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత.

**హైదరాబాద్ పెన్ పవర్:**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం సుంకిశాల గ్రామంలో ఈరోజు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చెరుకు శివయ్య గౌడ్, ఈ తాప రాములు ఆధ్వర్యంలో.

ఇంజమూరి రాజమణి 44 వేల రూపాయలు చెక్కును అందేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మొగిలిపాక నరసింహ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పోలేపల్లి వీరస్వామి మండల నాయకులు ఇంజమూరి రమేష్ పోలేపల్లి బాలకృష్ణ కొమ్మ గాని జంగయ్య మొగిలి పాక ఎల్లస్వామి రాచమల్ల శంకరయ్య రాచమల్ల స్వామి రాగిరి మల్లేష్ గౌడ్ లింగాల నరసింహ ఈతప సత్తయ్య వేముల నరసింహ బట్టు నరసింహ బొక్క కృష్ణారెడ్డి మంగ మల్లయ్య కుక్కల స్వామి లక్ష్మయ్య సత్యనారాయణ గౌడ్ రాములు అశోక్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని తొక్కిన పార్టీకి మాట్లాడే హక్కు లేదు

- అంబేద్కర్ ఆశయాలను బీజేపీ మాత్రమే ఆచరిస్తోంది
- ఎమర్జెన్సీ రోజున ప్రజల హక్కులను రద్దు చేసిన కాంగ్రెస్‌కి దేశం క్షమించదు
- ఒక్కసారి అయినా ఆదివాసి వ్యక్తికి సీఎం అవకాశం ఇవ్వలేదేంటి?
- తెలంగాణలో భవిష్యత్తు మార్గం బీజేపీయే.
- మీడియా సమావేశంలో భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు, మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్




**హైదరాబాద్ పెన్ పవర్:**"చరిత్ర లేకుండా వర్తమానం ఉండదు, వర్తమానం లేకుండా భవిష్యత్తూ ఉండదు. ప్రజాస్వామ్యం అనేది ఓటు వేయడం మాత్రమే కాదు, అది హక్కుల పరిరక్షణ. అలాంటి ప్రజాస్వామ్యాన్ని గతంలో కాంగ్రెస్ పార్టీనే తొక్కింది. దేశం మొత్తం గడ్డకట్టిన రోజున –జూన్ 25న –

ప్రజల స్వేచ్ఛ రద్దయ్యింది. అలాంటి పార్టీ నాయకులు ఇప్పుడు రాజ్యాంగం గురించి మాట్లాడటం గొప్ప దురాశ" అని భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు, మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ ఈటెల రాజేందర్ విమర్శించారు. ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ విధించి 50 సంవత్సరాలు అయిన సందర్భంగా ఎంపీ ఈటెల ఖమ్మం జిల్లా పర్యటన చేశారు. ఇందులో భాగంగా ఖమ్మం వీడియోస్ కాలనీలోని మినర్వా గ్రాండ్ హెూటల్‌లో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మీడియాతో మాట్లాడారు.

1975లో ఇందిరా గాంధీ ప్రకటించిన ఎమర్జెన్సీ గురించి ప్రస్తావిస్తూ, "అది దేశ ప్రజల గొంతు నులిమిన రోజు. ఆ రోజు దేశ రాజ్యాంగం నిలిపివేయబడింది. ఆ రోజు ప్రజలపై విచక్షణా రహిత అరెస్టులు జరిగాయి. అప్పటి పాలకులు ప్రజాస్వామ్యాన్ని కాలరాసారు. అలాంటి పార్టీకి %–% అదే కాంగ్రెస్ పార్టీకి %–% ఇప్పుడు రాజ్యాంగం మీద మాట్లాడే నైతిక హక్కే లేదు" అన్నారు.

"ఇవాళ పార్లమెంటులో, సభల్లో, సభ వెలుపల బాబా సాహెబ్ అంబేద్కర్ పేరు వినిపించకపోతే వారికి గడవదు. కానీ అదే అంబేద్కర్ గారి రాజ్యాంగాన్ని తొక్కిన పార్టీ కాంగ్రెస్. వారు ఆ రాజ్యాంగాన్ని చూపిస్తారు ..కానీ ఆచరించరు. వారు తీసుకొచ్చిన రాజ్యాంగాన్ని తామే సస్పెండ్ చేశారు. ప్రజల హక్కులను కొట్టి పడేశారు" అని ఘాటుగా విమర్శించారు.

వర్గీకరణ, వంచన, రాజకీయ ప్రయోజనాల కోసం ఆదివాసులను వాడుకుంటూ ఒక్కసారి అయినా వారికి సీఎం పదవి ఇచ్చే చిత్తశుద్ధి కాంగ్రెస్‌కు లేదని ఈటెల అన్నారు. "అంబేద్కర్ అందించిన రాజ్యాంగాన్ని నిజంగా గౌరవించే వారు వర్గాల మధ్య సమానత్వాన్ని ఆచరణలో పెడతారు. కానీ కాంగ్రెస్ పార్టీ ఓట్ల కోసం మాట్లాడిన మాటలతోనే తృప్తి చెందుతుంది. మోదీ మాత్రం అన్ని వర్గాలకు, అన్ని ప్రాంతాలకు సమాన న్యాయం చేస్తున్న నాయకుడు. ఆయనే నిజమైన అంబేద్కర్ ఆశయాల వారసుడు" అని వ్యాఖ్యానించారు.

"ఇప్పటికీ దేశ ప్రజలకు ఒకే ప్రశ్న. గతంలో తమను మోసగించినవారికి మరోసారి అవకాశం ఇవ్వాలా? లేక దేశ గౌరవాన్ని అంతర్జాతీయ స్థాయికి చేర్చిన నాయకుడికి మద్దతు ఇవ్వాలా? ఈ ప్రశ్నకు సమాధానం ప్రజలే ఇవ్వాలి. దేశానికి ప్రజాస్వామ్య పరిరక్షణ కావాలంటే బీజేపీయే సరైన మార్గం" అన్నారు ఈటెల.

రాజ్యాంగాన్ని పక్కన పెట్టి, ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసిన నేతల పేరుతో సంక్షేమ పథకాలను ప్రకటించడం నేడు రాజకీయం హాస్యాస్పద స్థాయికి చేరిందని ఈటల వ్యాఖ్యానించారు., రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర పథకాలను తమది అనిపించుకునే ప్రయత్నం చేస్తోందని, ఇందులో ప్రజల మేధస్సును అపహాస్యం చేయడం స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు . "నిన్న దేశాన్ని ఎమర్జెన్సీ కఠిన పాలనలోకి నెట్టిన నేత పేరుతో నేడు సంక్షేమ పథకాలను ప్రకటించడం హాస్యాస్పదం. ప్రజలు మర్చిపోరేమో అన్న అహంకారంతో జరుగుతున్న ఈ రాజకీయ ప్రదర్శనలు మాకు సహించలేవు" అన్నారు. ప్రజల్ని జైళ్లలో నానా చిత్రహింసలు పెట్టిన నాటి పాలకురాలిని మహనీయురాలిగా ప్రాజెక్ట్ చేయాలనుకోవడం బాధాకరమని, చరిత్రకు అవమానం కలిగించడమేనని విమర్శించారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర పథకాలపై కేవలం నామపత్రం మార్చి వాటిని తమదిగా ప్రకటిస్తోందని ఈటెల ఆరోపించారు. "తాగునీటి దగ్గర నుండి ప్రజలకు అవసరమైన రహదారులు, విద్య, వైద్యంపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు విడుదల చేసింది. కానీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం వాటిని తమ ప్రభుత్వం చేసినట్లుగా ప్రజల ముందుంచుతోంది" అని వ్యాఖ్యానించారు. "వాస్తవానికి కేంద్ర పథకాలు తారతమ్యంలేకుండా, అన్ని వర్గాల ప్రజలకు సమానంగా అమలవుతున్నాయి. మోదీ ప్రభుత్వం సంక్షేమాన్ని కులం, వర్గం అనే కంటితో చూడదు. అది భారత్‌కు చెందిన ప్రతి ఒక్కరి హక్కుగా భావించి పని చేస్తోంది" అన్నారు.

కులగణన విషయంలో బీజేపీ ప్రభుత్వం దృష్టి సారించిందని, ఈ అంశంపై నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర మంత్రివర్గం చాలా సమగ్రమైన చర్చలకు శ్రీకారం చుట్టిందని వెల్లడించారు. "దేశంలోని వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని, అన్ని సామాజిక వర్గాల ఆవశ్యకతలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకునే విధంగా బీజేపీ ముందుకు సాగుతోంది," అని తెలిపారు.

ఈటెల రాజేందర్ రాష్ట్ర ప్రభుత్వంపై నిశిత విమర్శలు చేస్తూ, ప్రజల అభివృద్ధిని హింసించేవిధంగా కాకుండా, అందరికీ సమానంగా మేలు కలిగించే విధానాన్ని కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తోందని స్పష్టం చేశారు. "ఆర్భాటాలు, పేరిట ప్రకటనలు మాత్రమే కాదు, వాస్తవ వికాసమే బీజేపీ ధ్యేయం. అందుకే దేశ వ్యాప్తంగా మోదీ ప్రభుత్వం మీద నమ్మకం పెరుగుతోంది. తెలంగాణలోనూ ఇదే ధోరణి రావాలి" అని ఆశాభావం వ్యక్తం చేశారు..

ఈ మీడియా సమావేశంలో ఆయన తన ప్రసంగాన్ని ముగించుతూ, "తెలంగాణలో రాబోయే రోజులు బీజేపీకి చెందినవే కావాలని, ప్రజలు బాధ్యతతో ఆలోచించి ఈ రాష్ట్రాన్ని కూడా దేశ ప్రధాన ఉత్థాన మార్గంలోకి తేవాలని కోరుతున్నాను. బీజేపీ ప్రజాస్వామ్య పునాది మీద నిలబడిన పార్టీ. రాజ్యాంగాన్ని గౌరవించే, ఆచరిస్తూ ముందుకు పోయే శక్తి. అలాంటి శక్తికి మద్దతు ఇవ్వడం ప్రజల భవిష్యత్‌కు మేలు చేస్తుంది" అని అన్నారు.

భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో

మాజీ ఎంపీ సీతారాం నాయక్,నాయకులు తాండ వినోద్ రావు, నున్నా రవి కుమార్,దేవకీ వాసుదేవరావు, గోంగూర వెంకటేశ్వర్లు, సన్నీ ఉదయ ప్రతాప్, ఇవి రమేష్,పుల్లారావు యాదవ్, గెంటేల విద్యాసాగర్,దొంగలు సత్యనారాయణ , విజయరాజు,శ్యామ్ రాథోడ్, తడుపునూరి రవీందర్, నెల్లూరు బెనర్జీ, సుదర్శన్ మిశ్రా, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన నాయకులు.

**హైదరాబాద్ పెన్ పవర్:**వలిగొండ మండలం నాతాళ్ళగూడెం గ్రామంలో ఈరోజు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు %మీూ% శ్రీ కుంభ అనిల్ కుమార్ రెడ్డి గారి ఆధ్వర్యంలో మండలంలో నాతాళ్లగూడెం గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా సెలెక్ట్ చేసి భారి నీటి పారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమర్ రెడ్డి గారి చేత ఇందిరమ్మ పత్రాలు ఇచ్చారు ఆ తర్వాత ఇండ్ల నిర్మాణం చేస్తున్నారు, కొందరికి బేస్మెంట్ బిల్లులు మరికొందరికి స్లాబ్ లెవల్ బిల్లులు వచ్చాయి కావున ఈ సందర్భంగా గ్రామంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు, మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు పంచాయతీ కార్యదర్శి

వివిధ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఉలిపె మల్లేశం , గ్రామ శాఖ అధ్యక్షులు పలుసం బాలరాజు, మాజీ ఎంపిటిసి ఉద్దగిరి భాస్కర్, మోటే పరంధాములు, కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి,

మహిళా సంఘం అధ్యక్షురాలు ఉద్దగిరి బాలమణి, కౌడె పార్వతమ్మ, మస్కు నరసింహ, పలుసం వెంకటేశం, నారి మల్లేశం తదితరులు పాల్గొన్నారు

# జిల్లా డిఐఈఓ హాసవత్ వెంకటేశ్వరరావు సేవలు అమోగం.

- ప్రశంస పత్రాన్ని అందజేసిన ఇంటర్మీడియట్ విద్యా



**హైదరాబాద్ పెన్ పవర్:**భద్రాద్రి జిల్లాలోని ఇంటర్మీడియట్ విద్యావిధాన పర్యవేక్షణ, కళాశాలల మెరుగైన నిర్వహణ, మంచి ఉత్తీర్ణతా శాతానికి కృషి చేసినందుకు గాను జిల్లా ఇంటర్మీడియట్ డిఐఈఓ హాసవత్ వెంకటేశ్వర రావు ను ఇంటర్మీడియట్ విద్యా కమిషనర్ కృష్ణ ఆదిత్య ప్రశంసించారు. ఈ సందర్భంగా కమిషనర్ చేతుల మీదుగా జిల్లా ఇంటర్మీడియట్ డిఐఈఓ హాసవత్ వెంకటేశ్వరరావు ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. జిల్లాలో విద్యా ప్రమాణాలను పెంచడానికి, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి డిఐఈఓ చేస్తున్న కృషిని కమిషనర్ కృష్ణ ఆదిత్య కొనియాడారు. జిల్లా ఇంటర్మీడియట్ డిఐఈఓ గా, భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా విధులు నిర్వహిస్తూ రాష్ట్రంలోనే వృత్తి విద్య విభాగంలో భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రథమస్థానం సాధించడం లో డిఐఈఓ హాసవత్ వెంకటేశ్వర రావు కృషి ఎనలేనిదని కమిషనర్ కృష్ణ ఆదిత్య పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో పని చేయాలని ఆకాంక్షించారు. , భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంచార్జ ప్రిన్సిపాల్ సుధాకర్ రెడ్డి తోపాటు అధ్యాపకులు సంపత్ కుమార్ , పద్మావతి,స్వరూప ,ఉమాలక్ష్మి ,ఆనంద్ బాబు , బాలకృష్ణ ,శ్రీనివాస రావు , రత్నం , గరుడాచలం, భూక్యా మాన్ సింగ్,లక్ష్మి ప్రసన్న , హేమలత , సోమేశ్ లు ఇంటర్మీడియట్ డిఐఈఓ హాసవత్ వెంకటేశ్వరరావు కు శుభాకాంక్షలు తెలిపారు

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత.



**హైదరాబాద్ పెన్ పవర్:**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని లింగరాజు పల్లి గ్రామంలో గ్రామ శాఖ సమక్షంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఇవ్వడం జరిగింది. గొలనుకొండ సత్తమ్మ 34 వేల రూపాయలు, పబ్బు సత్తమ్మ 60 వేల రూపాయలు, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు లింగరాజుపల్లి కాంగ్రెస్ గ్రామ శాఖ బో డీ గే నరసింహ ఆధ్వర్యంలో, ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ లీడర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదల కల నెరవేర్చడమే కాంగ్రెస్ పార్టీ, ధ్యేయం

- మండల్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ ముజామిల్
- ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేసిన కాంగ్రెస్ నాయకులు




**హైదరాబాద్ పెన్ పవర్:**చేగుంట మండల్ చందాయిపెట్ గ్రామంలో బుధవారం నాడు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మండల్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ మొహమ్మద్ ముజామిల్,మండల్ హౌసింగ్ ఏ ఇ, రియాజుద్దీన్, పంచాయతీ సెక్రెటరీ కృష్ణ, ఆధ్వర్యంలో శంకుస్థాపన చేసి,ముగ్గులు పోసి శంకుస్థాపన చేసిన కాంగ్రెస్ నాయకులు,ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టడం చాలా సంతోషకరం ఉందని, గత ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టకపోవడంతో,ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించడం జరిగిందిఅని అన్నారు, అందుకుగాను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట, ప్రతి పథకం ప్రజల వద్దకే వెళుతుందిఅని అన్నారు ఇందిరమ్మ ఇండ్ల , మా గ్రామానికి 30 మంజూరు చేసినందుకు కాంగ్రెస్ పార్టీ తరుపున సోనియా గాంధీకి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉమ్మడి మెదక్ జిల్లా నూతన మంత్రివర్యులు వివేక్ కు,దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సిహెచ్ శ్రీనివాస్ రెడ్డికి, కృతజ్ఞతలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో, మండల ఏఈ, మహమ్మద్ రియాజ్, గ్రామ కార్యదర్శి కృష్ణ, ఇందిరమ్మ కమిటీ, మెంబర్స్, పబ్బ నగేష్ గుప్తా, బైండ్ల శివరాజయ్యా, అచంపేట్ పద్మ స్వామి, బాసరాజు, ఉప్పరి సిద్దిరాములు, అచంపేట్ యాదగిరి, ఎల్లమేశ్వర్, చితబోయిన రాములు,నర్సింలు, స్వామి,అవుబోతు మల్లేష్,లబ్ధిదారులు,తదితరులు పాల్గొన్నారు,

# ప్రతి విద్యార్థి విద్యా ప్రమాణాలు మెరుగు పరిచేందుకు చర్యలు .....

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ
- రఘునాథపాలెం మండలం రాంక్యా తండా ఎంపిపిఎస్ పాఠశాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్




**హైదరాబాద్ పెన్ పవర్:**ప్రతి విద్యార్థి విద్యా ప్రమాణాలు మెరుగు పరిచేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు.
స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, గురువారం రఘునాథపాలెం మండలం రాంక్యా తండా ఎంపిపిఎస్ పాఠశాలను తనిఖీ చేశారు.
ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ తరగతి గదిలో వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వినూత్న పద్ధతులలో పాఠ్యాంశాలను బోధిస్తూ విద్యార్థులకు అర్థమయ్యేలా చూడాలని అన్నారు.
విద్యార్థుల తల్లిదండ్రులను సైతం భాగస్వామ్యం చేయాలని, రెగ్యులర్ గా పేరెంట్ టీచర్ మీటింగ్ ప్రతి నెలా నిర్వహించాలని అన్నారు. పిల్లలకు చదువుతో పాటు విలువలు కూడా నేర్పించాలని అన్నారు.
పాఠశాల తనిఖీ సమయంలో ఉపాధ్యాయులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరుల పాల్గొన్నారు.

# 212, 217 బెటాలియన్ల కంపెనీ ఫీల్డ్ హాస్పిటల్‌ను సందర్శించిన .డిప్యూటీ ఇన్‌స్పెక్టర్.



- జనరల్ ఆఫ్ పోలీస్ రాజేష్ కుమార్ పాండే,

**హైదరాబాద్ పెన్ పవర్:** డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ఆప్స్ రేంజ్ కొంటా) సూరజ్ పాల్ వర్మ మరియు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ రాజేష్ కుమార్ పాండే, కిష్టారామ్ యాక్సిస్‌లోని 212 మరియు 217 బెటాలియన్ల కంపెనీలు మరియు ఫీల్డ్ హాస్పిటల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ఆప్స్ రేంజ్ కొంటా) సూరజ్ పాల్ వర్మ కంపెనీ సిబ్బందికి మాట్లాడుతూ, కర్రెగుట్ట మరియు ఛత్తీస్‌గఢ్‌లో జరుగుతున్న వివిధ నక్సల్ వ్యతిరేక కార్యకలాపాలలో నక్సలైట్లకు వ్యతిరేకంగా దళం యొక్క ఇంటెన్సివ్ ఆపరేషన్ నక్సలైట్లలో భయానక పరిస్థితిని సృష్టించిందని మరియు ఇప్పుడు వారు దళంలోని చిన్న బృందాలపై దాడి చేయడానికి మరియు . ఎల్ ఇ డి లను అమర్చడం ద్వారా దళానికి హాని కలిగించడానికి ప్రయత్నిస్తున్నారని చెప్పారు. దీనితో పాటు, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ కూడా కంపెనీ కమాండర్‌ను తన కంపెనీ ఆపరేషన్ ప్రాంతంలో ఇంటెన్సివ్ ఆపరేషన్లు నిర్వహించాలని మరియు గ్రామస్తుల మధ్య పరస్పర సమన్వయాన్ని సృష్టించాలని ఆదేశించారు. ఈ రోజుల్లో నక్సల్స్ అమాయక గ్రామస్తులను మరియు లొంగిపోయిన నక్సల్స్‌ను చంపడానికి సంబంధించిన అంశాలను కూడా ఆయన చర్చించారు. వర్షాకాలంలో ఈ ప్రాంతంలో విషపూరిత పాములు మరియు కీటకాలు రాకుండా అదనపు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన వారికి తెలియజేశారు.
ఈ సందర్భంగా, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సూరజ్ పాల్ వర్మ, అధికారులు మరియు అన్ని కంపెనీ కమాండర్లకు వర్షాకాలంలో ఈ ప్రాంతంలో మరిన్ని ఆపరేషన్లు ఉండాలని వివరించారు, ఎందుకంటే వర్షాకాలంలో నక్సలైట్లు తమ శిక్షణను రిఫ్రెష్ చేస్తారని మరియు వారికి వారి శిక్షణను రిఫ్రెష్ చేసుకునే అవకాశం ఇవ్వకూడదని డైరెక్టరేట్ జనరల్ తెలియజేశారు మరియు మరిన్ని ఆపరేషన్లు నిర్వహించడం ద్వారా నక్సలైట్లను మన ప్రాంతం నుండి దూరంగా ఉంచాలని సూచించారు. దీనితో పాటు, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (కొనసాగింపు శ్రేణి) సూరజ్ పాల్ వర్మ మరియు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ రాజేష్ శర్మ పాండే కూడా . ఫ్ ఓ బి దుబ్బమార్కాలో మినీ స్విచ్‌ల హ్యాంగర్‌ను ప్రారంభించారు.
ఈ సందర్భంగా, 217 బిఎన్ కమాండెంట్ విజయ్ శంకర్, 212 బిఎన్ సెకండ్ కమాండింగ్ ఆఫీసర్ గజేంద్ర బహదూర్ సింగ్, 212 బిఎన్ సెకండ్ కమాండింగ్ ఆఫీసర్ శ్రీ దినేష్ కుమార్, 217 బిఎన్ సెకండ్ కమాండింగ్ ఆఫీసర్ వీరేంద్ర కుమార్ మరియు 212 బిఎన్ డిప్యూటీ కమాండెంట్ గౌరవ్ కుమార్ శర్మ, సబార్డినేట్ అధికారులు మరియు జవాన్లు కూడా పాల్గొన్నారు.

# కంచెగచ్చిబౌలి భూవివాదం.. సెబీకి హరీశ్ రావు ఫిర్యాదు !

**నిబంధనల ఉల్లంఘనపై పూర్తి స్థాయి విచారణకు డిమాండ్**



**హైదరాబాద్ పెన్ పవర్:** కంచెగచ్చిబౌలిలోని వివాదాస్పద భూముల తాకట్టు వ్యవహారం రాష్ట్ర రాజకీయాలను కుదిపేస్తోంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు ప్రముఖ ఆర్థిక నియంత్రణ సంస్థ సెబీ ఛైర్మన్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.
తెలంగాణ ప్రభుత్వ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ ద్వారా దాదాపు 400 ఎకరాల అటవీ భూమిని తాకట్టు పెట్టి రూ.10,000 కోట్ల రుణం రుణం తీసుకున్నట్లు హరీష్ రావు సెబీ ఛైర్మన్‌కు రాసిన నాలుగు పేజీల లేఖలో పేర్కొన్నారు.
ఈ భూములు తెలంగాణ అటవీ విభాగానికి చెందినవేనని, సుప్రీంకోర్టు నియమించిన సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ ఇప్పటికే ఈ ప్రాంతాన్ని అటవీ భూమిగా గుర్తించిందని హరీశ్ రావు లేఖలో పేర్కొన్నారు. సుప్రీంకోర్టు సైతం అటవీ భూములను ధ్వంసం చేసిన అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ జైలుశిక్షల అంశాన్ని ప్రస్తావించిందని గుర్తు చేశారు.

**ఆర్థిక అవకతవకలపై ఆరోపణలు**

టీజీఐఐసీ వార్షిక ఆదాయం రూ.150 కోట్లకు మించని స్థితిలో ఉండి కూడా వేల కోట్ల అప్పులు చేయడం ఆర్థిక అవకతవకల నిదర్శనమని హరీశ్ రావు ఆరోపించారు. అంతేకాకుండా, ప్రైవేట్ సంస్థను పబ్లిక్ సంస్థగా మారుస్తూ పారదర్శకత లేకుండా వ్యవహరించారని అన్నారు. ఇలాంటి మార్పులపై సెబీ నిబంధనలు ఎలా పాటించబడ్డాయన్న విషయంపై సందేహాలు వ్యక్తం చేశారు.

**పూర్తి స్థాయి విచారణకు డిమాండ్**

భూమిని తాకట్టు పెట్టి తీసుకున్న రుణాల కోసం మధ్యవర్తులకు రూ.169.83 కోట్లు బ్రోకరేజ్ చెల్లించడాన్ని కూడా హరీశ్ రావు లేఖలో ప్రస్తావించారు. ఇది ఆర్థిక బాధ్యతల నిర్లక్ష్యం, ప్రజాధనంతో ఆటలాడటమేనని విమర్శించారు.
ఈ మొత్తం వ్యవహారంపై పూర్తి స్థాయి విచారణ చేపట్టి, నిజాలను వెలికితీయాలని సెబీకి హరీశ్ రావు విజ్ఞప్తి చేశారు. అటవీ భూములను తాకట్టు పెట్టడం, అక్రమంగా రుణాలు పొందడం, పారదర్శకత లేని మార్పులుఅన్ని అంశాలపై సమగ్ర దర్యాప్తుతో ప్రజలకు నిజాలు తెలియజేయాలని కోరారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా మాదకద్రవ్య వ్యతిరేక దినోత్సవం..



**హైదరాబాద్ పెన్ పవర్:**అంతర్జాతీయ మాదకద్రవ్య వ్యతిరేక వారోత్సవాన్ని పురస్కరించుకుని, ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహేశ్వరం లోని జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) విభాగం %ఊ% యాంటీ డ్రగ్ కమిటీ (ఏడిసి) ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ డాక్టర్. సంగి రమేశ్ అధ్యక్షతన ప్రారంభం కావడం జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన మహేశ్వరం ఎస్.ఐ మధుసూదన్ మాట్లాడుతూ.. యువత డ్రగ్స్ బారిన పడి వారి విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని వారు పేర్కొన్నారు. అనంతరం ప్రిన్సిపల్ డాక్టర్. సంగి రమేశ్ మాట్లాడుతూ డ్రగ్స్ పై యువతకు అవగాహనను కల్పించారు. డ్రగ్స్ గురించి వాటిని వాడితే వచ్చే పరిణామాల గురించి తమ పిల్లలకు, విద్యార్థులకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. మత్తు పదార్థాల పడకుండా ఉండాలని దీనివల్ల ఆరోగ్యం పాడవుతుందని, భవిష్యత్తు అంధకారమవుతుందని,విద్యార్థులకు సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో డ్రగ్స్ అవేర్నెస్ పై నార్కోటిక్స్ బ్యూరో వారు చేపట్టిన వివిధ కార్యక్రమాలను షెడ్యూల్ ప్రకారం విద్యార్థులకు నిర్వహించి పోటీ కార్యక్రమాలలో గెలుపొందిన విద్యార్థులకు టిజిఎన్ఏబి నార్కోటిక్స్ డిపార్ట్మెంట్ వారు అందించిన బంగారు, వెండి, బ్రాంజ్ మెడల్స్ ను, ప్రశంసా పత్రాలను ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందించడం జరిగింది. మెడల్స్ సాధించిన విద్యార్థులను అతిథులు ప్రిన్సిపాల్ అధ్యాపకులు ప్రశంసించడం జరిగింది. అనంతరం ఎన్ఎస్ఎస్ పిఓ ఎండ్ ఎడిసి ఇంచార్జి డాక్టర్ జాహెదా బేగం ఆధ్వర్యంలో విద్యార్థులు అద్యాపకులు మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా అందరూ కలిసి ప్రతిజ్ఞ చేశారు. విద్యార్థులు అద్యాపకులు మహేశ్వరం డిగ్రీ కళాశాల నుండి మహేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధి వరకు ర్యాలిని చేపట్టి నినాదాలు చేస్తూ విజయవంతంగా ప్రజల్లో మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా అవగాహనను కల్పించారుఈ కార్యక్రమంలో ఎస్.ఐ సతీష్, ఎంఈఓ కస్నా నాయక్, ఐసిడిఎస్ మహేశ్వరం సూపర్వైజర సువర్ణ, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ చందన, ఐక్యూఏసి కో-ఆర్డినేటర్ డాక్టర్ ఇంతియాసుద్దీన్ ఫారూఖి, డాక్టర్ ఉపేంద్ర, డాక్టర్ గోపాల్, శ్రీదేవి, చిన్నోజి, నరేందర్ రెడ్డి ,కుమార్, రమేష్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రస్తుత మున్సిపల్ కౌన్సిల్ సమావేశం అజెండాలో...

- **30 అడుగుల రోడ్డు రద్దు చేసే అంశంను చేర్చండి....**
- **మున్సిపల్ కమీషనర్ ఎన్. గంగిరెడ్డి ని కోరిన..**
- **ఎమ్మిగనూరు హిందూ రుద్ర స్మశాన వాటిక పరిరక్షణ కమిటీ నాయకులు .**



**హైదరాబాద్ పెన్ పవర్:**ఎమ్మిగనూరు హిందూ రుద్ర స్మశాన వాటిక భూమి మీదుగా 30 అడుగుల రోడ్డును వేయుటకు గతంలో మున్సిపల్ కౌన్సిల్లో ఆమోదించిన తప్పుడు తీర్మానాన్ని రద్దు చేసే అంశానికి సంబంధించి రేపు జరుగబోవు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం అజెండాలో చేర్చి రద్దుచేసి తీర్మానం చేసే విధంగా చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి ని గురువారం హిందూ స్మశాన వాటిక పరిరక్షణ కమిటీ నాయకులు కలసి విజ్ఞప్తి చేశారు. ఇందుకు మున్సిపల్ కమీషనర్ ఎన్. గంగిరెడ్డి సానుకూలంగా స్పందించారని ఎమ్మిగనూరు హిందూ రుద్ర స్మశాన వాటిక పరిరక్షణ కమిటీ నాయకులు తెలిపారు.

# యువత చెడు వ్యసనాలకు బానిసలు కావొద్దు..



### డ్రగ్స్ రహిత సమాజం కోసం యువత పాటుపడాలి..

### సిడిపిఓ ఎస్. రేణుక

**హైదరాబాద్ పెన్ పవర్:**సమాజంలో డ్రగ్స్ రహిత సమాజం కోసం యువకులు తమ వంతు పాటుపడాలని సిడిపిఓ అధికారి ఎస్. రేణుక పిలుపునిచ్చారు. గురువారం అంతర్జాతీయ యాంటీ డ్రగ్స్ డే సందర్భంగా హయత్ నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిడిపిఓ అధికారి ఎస్. రేణుక, హయత్ నగర్ సిఐ నాగరాజు గౌడ్ హాజరై మాట్లాడారు. ఆరోగ్యానికి హాని కలిగించే మత్తుపదార్థాలను, మాదకద్రవ్యాలను శాశ్వతంగా వదిలితేనే బంగారు భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ప్రతి ఒక్కరూ డ్రగ్స్ రహిత సమాజం కోసం పాటుపడాలని తెలిపారు. ఈనాడు యువతరాన్ని దారి మళ్లించి చెడు మార్గాల్లో నడిపిస్తున్న దురలవాట్లలో మాదకద్రవ్యాల వినియోగం తీవ్రమైనదన్నారు. ప్రతి ఒక్కరూ మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి బంగారు భవిష్యత్తును ఏర్పాటు చేసుకోవాలని కోరారు. చదువుపై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎవరైనా డ్రగ్స్ వాడుతున్నట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. విద్యార్థులు చిన్నతనం నుంచే మంచి అలవాట్లు, మంచి స్నేహాలను అలవర్చుకోవాలన్నారు. కష్టపడి చదివిస్తున్న తల్లిదండ్రులకు మంచి పేరు పిల్లల ద్వారానే వస్తుందని, అందుకు అనుగుణంగా ముందుకెళ్లాలని సూచించారు. ప్రతి ఒక్కరూ మనకు హాని కలిగించే మత్తు పదార్థాలకు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. యువత ఎక్కువ మంది మత్తు పానీయాలకు, మత్తు పదార్థాలకు బానిసలై రహదారి ప్రమాదాల్లో ఎంతోమంది ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబా ఆర్థిక పరిస్థితి బాగుండాలి అంటే యువతే కీలకమని అటువంటి యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగాల్లో స్థిరపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, అంగన్వాడి సిబ్బంది అలివేలు, బాలామణి, కళాశాల సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలపై భారం పడకుండా చూడాలి

- **వాగుల నుండి ఉచితంగా ఇసుక తీసుకునేందుకు అనుమతులు ఇవ్వాలి...**
- **మానవతా దృక్పథంతో తక్కువ ధరకే కంకరను ఇవ్వాలి...**
- **మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే పేద ప్రజలకి ఆర్థిక భారం పడకుండా మానవత దృక్పథంతో చూడాలని క్రషర్ యజమానులకు, అలాగే గ్రామాలకు దగ్గరగా ఉన్న వాగుల నుండి ఉచితంగా ఇసుక తీసుకునే విధంగా సంబంధిత అధికారులు అనుమతులు ఇవ్వాలని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి తెలిపారు. గురువారం మునుగోడులోని క్యాంపు కార్యాలయంలో మునుగోడు మండలానికి చెందిన పలు గ్రామాలకు చెందిన ఇందిరమ్మ ఇల్లులు మంజూరైన లబ్దిదారులు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని కలిసి స్థానికంగా వున్న వాగుల నుండే ఉచితంగా ఇసుకను తీసుకునే విదంగా అనుమతులు ఇప్పించాలని కోరారు. వెంటనే ఎమ్మెల్యే మైనింగ్ అధికారులు,కలెక్టర్ తో మాట్లాడి అనుమతులు ఇవ్వాలన్నారు.ఎమ్మెల్యే అడిగిన విదంగానే అనుమతులు ఇస్తామని అధికారులు ఫోన్ లో తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమయ్యే కంకర కాంక్రీట్ లో ఉపయోగించే చిన్న సైజు రాయిని మానవత దృక్పథంతో తక్కువ ధరకు ఇవ్వాలని క్రషర్ యజమానులను సైతం కోరారు.వెంటనే క్రషర్ యజమానులు కూడా స్పందించి తమవంతుగా ధరలు తగ్గిస్తామని వారితో చెప్పారు.

మరో వైపు ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఉన్న సిమెంట్ పరిశ్రమల యజమానులతో కూడా మాట్లాడి ఇందిరమ్మ ఇల్లులు నిర్మించుకునే పేదవారికి తక్కువ ధరకు సిమెంటు లభించేలా ప్రయత్నిస్తానని లబ్ధిదారులకు హామీ ఇచ్చారు.గత పది సంవత్సరాలుగా పేదవారు సొంతింటి కలకు దూరంగా ఉన్నారని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజలకు ఇందిరమ్మ గృహాలు మంజూరు చేశామని ఆ ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం వైపు నుండి వచ్చే నిధులతోపాటు,పేద ప్రజలపై ఆర్థిక భారం పడకుండా ఉచితంగా ఇసుక ఇవ్వడంతో పాటు, నిర్మాణానికి అవసరమయ్యే మెటీరియల్ కాస్ట్ తగ్గించే విధంగా ప్రయత్నం చేస్తామని లబ్దిదారులకు ఎమ్మెల్యే తెలిపారు.

# రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అర్హులైన యువకులకు అందించాలి

**సిబిల్ స్కోర్ తో సంబంధం లేకుండా అందించాలి**

**వైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధుకృష్ణ**

**డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి ఖయ్యూం**

**హైదరాబాద్ పెన్ పవర్:**రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అర్హులైన యువకులందరికి సిబిల్ స్కోర్ తో సంబంధం లేకుండా అందించాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధు కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో డివిజన్ అధికారి శ్రీనివాస్ కి డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధు కృష్ణ ఆధ్వర్యంలో మెమొరండం అందించారు. ఈ సందర్భంగా పల్లె మధు కృష్ణ మాట్లాడుతూ... అర్హులైన వారందరికీ స్వయం ఉపాధి కొరకై 50 వేల రూపాయల నుండి 5 లక్షల వరకు రుణాలు ఇస్తామని రాజీవ్ యువ వికాస్ పథకానికి 6000 కోట్లు కేటాయించారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈపథకానికి 16 లక్షల 25 వేల మంది దరఖాస్తు చేసుకున్నారని అన్నారు. జూన్ 2న తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజున లబ్ధిదారులకు నిధులు విడుదల చేస్తున్నామని ప్రచారం జరిగిన వాయిదా వేశారని అన్నారు. రాజకీయ ప్రమేయం లేకుండా అర్హులైన యువకులందరిని ఎంపిక చేసి రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా నిధులు విడుదల చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి ఖయ్యూం, జిల్లా సహాయ కార్యదర్శి గుడ్డేటి సూర్జిత్, నాయకులు రత్నం శ్రీకాంత్, యానాల రాజశేఖర్ రెడ్డి, మానె కుమారస్వామి, బర్రె రాజు బర్రె శశి, బోయ పృథ్వి, బోయ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.